జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం, మార్చి 10, 2024 పేజీలు 07

## భూనిర్వాసితులకు అన్యాయం జరుగకుండా చూడండి



- భూసేకరణ పనులు స్పీడప్ చేయండి
- నష్టపరిహారం త్వరగా అందేలా చూడండి
- అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- నేషనల్ హైవే రోడ్డు పనులపై సమీక్ష

7లో..

అందరి సహకారంతోనే

## మహా శివరాత్రి విజయవంతం

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వేములవాడ, మార్చి 9, (ప్రజాజ్యోతి): అందరి సహకారం, సమన్వయంతో మహా శివరాత్రి జాతర విజయవంతమైందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మహా శివరాత్రి జాతర విజయవంతమైన సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ శనివారం వేములవాడలో మాట్లాడారు. అన్నిశాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్త కుండా చూడగలిగామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. రూ.4.5 కోట్లతో భక్తులకు సౌకర్యాలు కల్పించిందన్నారు. జాతర విజయవంతం కు మార్గదర్శనం చేసిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ మిగతా 2లో..

# ఆధ్యాత్మం ఆమోఘం



## ప్రశాంతంగా ముగిసిన ఉత్సవాలు

- జాతర ఏర్పాట్లపై ప్రభుత్వ విప్ 'ఆది' ప్రత్యేక చొరవ
- అధికారుల సమన్వయంతో 'జాతర' విజయవంతం
- ఆర్జిత సేవల ద్వారా రూ. 98.82 లక్షల ఆదాయం
- తిరుగు ప్రయాణమైన భక్తులు



వేములవాడ, మార్చి 9, (ప్రజాజ్యోతి) వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి క్షేత్రంలో మూడు రోజుల పాటు జరిగిన మహా శివరాత్రి వేడుకలు శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి. వివిధ రాష్ట్రాలు, వివిధ జిల్లాల నుంచి లక్షలాదిగాతరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. తమ మనోవాంఛ తీరాలని కోరుతూస్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కులను చెల్లించుకున్నారు. స్వామివారి సన్నిధిలో ఉపవాసాలతో జాగారాలు చేసుకునిధర్మగుండంలో స్నానాలచరించి నైవేద్యం స్వీకరించి శివరాత్రి వ్రతాన్ని నోముకున్నారు. ఆలయ ప్రాంగణం, గుడిచెరువులో, పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున భక్తులు జాగారాలు చేసుకున్నారు. రాష్ట్ర సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన'శివార్చన' ఆధ్యాంతం భక్తులను ఆకట్టుకుంది. వచ్చే ఏడాదిగా తిరిగివస్తామంటూ భక్తులు ఆలయ గోపురాలకు దండాలుపెడుతూ తమ సొంత మిగతా 2లో..















# ఆధ్యాంతం అమోఘం

మొదటిపేజీ తరువాయి..

ప్రాంతాలకు వెళ్లారు. గత మూడు రోజులుగా కొనసాగిన మహాశివరాత్రి జాతర వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

**తిరుగు ప్రయాణమైన భక్తులు..**

మహా శివరాత్రికి విచ్చేసిన భక్తులు రాజన్నను దర్శించుకొని, మళ్ళొచ్చే శివరాత్రికి వస్తామంటూ జానపదగేయాలు పాడుకుంటూ నెత్తిపై మూఠలు పెట్టుకుని బస్టాండ్లవైపు భక్తులు తిరుగు ప్రయాణమయ్యారు. మహాశివరాత్రి వేడుకల సందర్భంగా మూడు లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లుగా ఆలయ అధికారులు తెలిపారు.

**ప్రత్యేక ఆకర్షణగా 'శివార్చన'..**

సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలోతెలంగాణ కళావైభవాన్ని చాటేలా నిర్వహించిన శివార్చన కార్యక్రమం ఎంతో ఆకర్షణగా నిలిచింది.తెల్లవార్లు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో భక్తులను కట్టి పడేసింది. పేరిణి తాండవ నృత్యం, ఒగ్గుడోలు, శివుడినాట కాలు, తదితర కార్యక్రమాలు ప్రత్యేకఆకర్షణగా నిలిచాయి. చాలా మంది జాతరకు వచ్చిన వారు సాంస్కృతికకార్యక్రమా



లను వీక్షించారు.

**ప్రశాంతంగా ముగిసిన వేడుకలు..**

మహాశివరాత్రి వేడుకలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. గుడిచెరువు, ఆలయ పరిసరాల్లో పట్టణ పురపాలక సంఘం, ఆలయ పారిశుద్ధ్య కార్మికులు పరిశుభ్రత పనులుచేపట్టారు. మహాశివరాత్రి జాతర వేడుకల్లో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేశారని వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఈవో కృష్ణ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

**అర్జిత సేవల ద్వారా 98.82 లక్షల ఆదాయం..**

మహాశివరాత్రి జాతర సందర్భంగా రాజన్న ఆలయ ఆర్జిత సేవల ద్వారా 7వ తేదీన రూ. 24,22,392 8వ తేదీన 74,06,600 ఆదాయం సమకూరింది. రెండు రోజుల్లో రూ. 98.82 లక్షల ఆదాయం చేకూరింది. హుండీ లెక్కింపు చేపట్టాల్సి ఉంది.


**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ..**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరిగిన మహా శివరాత్రి జాతర వేడుకల విజయవంతంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గతంలో పలుమార్లు ఆలయ పాలక మండలి అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఉండడంతో మహా శివరాత్రి జాతర ఏర్పాట్ల నుంచి వాటి అమలుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఎమ్మెల్యే సూచనలతో విఐపిల దర్శనంతో సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ అభివృద్ధిపై ఇప్పటికే పలుమార్లు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించగా నిధులు మంజూరు చేశారు. మహాశివరాత్రి జాతర వేడుకలకు ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి కూడా హాజరు కాలేదు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసి జాతరకు ఆహ్వానించగా ఆయన పర్యటన ఖరారు అయ్యింది. చివరి నిమిషంలో పర్యటన రద్దు అయ్యింది. భక్తులకు ఉచిత అల్పాహారం అన్నదానం మంచినీటి సరఫరాలు ప్రత్యేక దృష్టి పెట్టి విరివిగా ఏర్పాటు చేశారు. నిత్యం ఉన్నతాధికారులతో సమీక్షించారు. చివరి భక్తుడి వరకు దర్శనం కల్పించాలని ఆలయ అధికారులకు సూచించారు. గతంలో పట్టు వస్త్ర సమర్పణ శివరాత్రి రోజున జరిగేది. ఈసారి మాత్రం ఒకరోజు ముందుగానే ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆది శ్రీనివాస్ సూచనలతో ముందస్తు నిర్వహించడంతో సామాన్య భక్తులకు దర్శనం సాఫీగా కొనసాగింది. మహా జాతరలో పాలుపంచుకున్న అధికారులకు, సేవకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.









### అందరి సహకరంతోనే
## మహా శివరాత్రి విజయవంతం

మొదటిపేజీ తరువాయి..

శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తమకు అందుబాటులో ఉంటూ జాతర ఏర్పాట్ల పై పలు సూచనలు, సలహాలు అందజేశారని విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఉంటూ పర్యవేక్షణ చేసిన స్థానిక ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆలయ ఈఓ కృష్ణ ప్రసాద్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులకు విప్ ధన్యవాదాలు తెలియజేశారు. మహా శివరాత్రి జాతర, దక్షిణ కాశీ గా ప్రసిద్ధి చెందిన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ప్రాశస్త్యాన్ని మీడియా ప్రపంచానికి చాటి చెప్పిందని విప్ కొనియాడారు. జాతరను విజయవంతం చేయడంలో సహకారం అందించిన మీడియా ప్రతినిధులకు విప్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 7 వ తేదీన మహా శివరాత్రి జాతర ప్రారంభం కాగా, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది జాతర పనుల్లో కష్టపడి పనిచేశారని, భక్తులకు ఇబ్బంది లేకుండా తమ వంతు కృషి చేశారని విప్ వివరించారు. ఆర్టీసీ సంస్థ దాదాపు 400 బస్సులను కేటాయించి.. 3వేల ట్రిప్పులు నడిపిందని తెలిపారు. దాదాపు 3 లక్షలకు పైగా మంది భక్తులు తరలి వచ్చి రాజన్నను దర్శించుకున్నారని జాతర సందర్భంగా రాజన్న ఆలయ ఆర్జిత సేవల ద్వారా వచ్చిన ఆదాయం వివరాలు ఈఓ వెల్లడించారు.



## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందామాంబ కళ్యాణ మహోత్సవం

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 9 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో జగద్గురు శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిలు శ్రీ గోవిందామాంబ ల కళ్యాణ మహోత్సవం రాత్రి 11 గంటలకు నిర్వహించడ జరిగింది.పురోహితులు రాంబ్రహ్మం వంగల ప్రవీణ్ ఆచార్యులు మారుతి ఆచార్యులు వేద మంత్రాలతో కళ్యాణ మహోత్సవం జరిపారు.శనివారంఉదయం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం జరిగిన అనంతరంశ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి గోవిందమ్మ సమేతంగా పూల రథం పై పట్టణ పలు మాడ వీధుల్లో ఊరేగింపు చేశారు.మహిళలుస్వామివార్లకు మంగళహారలతో గణ స్వాగతం పలికారు. ఈ కార్యక్ర మంలో స్వర్ణకార సంఘ అధ్యక్షులు నాంపల్లి సింహాద్రి ,కౌన్సి లర్ ఓజ్జల బుచ్చిరెడ్డి,ప్రధాన కార్యదర్శి దురిశెట్టి నటరాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఇందూర్ గిరిధర్ ,కోశాధికారి నాంపల్లి సంజీవ్ , సహాయ కార్యదర్శి కోటగిరి సంతోష్, స్వర్ణకార సంఘ రాష్ట్ర నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి ఇల్లెందుల శ్రీధర్ నాంపల్లి మారుతి తునికి భూమయ్య వంగల మహేష్ ఐలాపూర్ శ్రీనివాస్ వంగల మహేందర్ తాడూర్ల శ్రీనివాస్ ఇల్లెందుల రామానుజన్ మండ లోజు రామానుజన్, దోనోజు వెంకటేష్, గాలి పెల్లి నాగరాజు, శ్రీరామ ప్రవీణ్, తునికి చిన్న అంజయ్య ,రవి, విజయ్,లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 9 ( ప్రజా జ్యోతి) : నిన్న జరిగిన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కోరుట్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని మెట్ పల్లి మండలం కోనారావుపేట, మేడిపల్లి గ్రామాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణారావు వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటి పెల్లి శ్రీనివాస్ రెడ్డి, అల్లూరు మహేందర్ రెడ్డి, తీపి రెడ్డి అంజిరెడ్డి, శంకర్ సాయి రెడ్డి, గంగారెడ్డి, రవి,జనార్ధన్,పరంధాములు తో పాటు తదితరులు ఉన్నారు

## పుట్టపాక ఫీడర్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**ఏ ఈ: శ్రీనివాస్**

మంథని,మార్చి 9 (ప్రజా జ్యోతి) నేటి ఉదయం 7.00గంటల నుండి 10.00గంటల వరకు మంథని సబ్ స్టేషన్ పరిధిలోని 11కే వి పుట్టపాక ఫీడర్ పై చెట్ల కొమ్మలు (పి ఎం ఐ)తొలగించే పనులు ఉన్నకారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందనీ ఏ ఈ (ఎక్లాస్ పూర్,ఆపరేషన్) శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. లక్కేపూర్, తోటగోపయ్యపల్లి, గుమ్మునూర్, గాజులపల్లి, మైదుపల్లి గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.



# భావితరాల భవిష్యత్తుకు బంగారు బాటలు

**రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్**
**ప్రతి నిరుద్యోగ యువతకు ఉపాధి లభించేలా నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటు**
**మన వనరుల్లో మన ప్రాంత ప్రజలకు భాగస్వామ్యం కల్పిస్తాం**
**రామగుండంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మార్చి -09: రామగుండం నియోజకవర్గ పరిధిలో నిరుద్యోగ సమస్యలు పరిష్కరిస్తూ, భావితరాలకు బంగారు బాటలు వేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. శనివారం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండంలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ (టి.ఎస్.- ఎస్.టి.ఇ.పి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగాజాబ్ మేళా కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో మెగా జాబ్ మేళాకు అద్భుతమైన స్పందన వచ్చిందని,నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, దీనిని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రామగుండంలో కూడా నిరుద్యోగయువతకు ప్రస్తుతం అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుంటూ నిరుద్యోగాన్ని పూర్తిస్థాయిలో తొలగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, మన భవిష్యత్తు తరాలకు బంగారు భవిష్యత్తు ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. సింగరేణి, మున్సిపాలిటీ, మెడికల్ కాలేజ్, ఎన్.టి.పీ.సి, జెన్.కో, ఆర్.ఎఫ్.సి.ఎల్., ఇంకా మన ప్రాంతంలో ఉన్న అవకాశాలను పూర్తి స్థాయిలో మన ప్రాంత యువతకే ఇస్తామని, అదేవిధంగా ప్రభుత్వం విడుదల చేసే ఉద్యోగాల పరిధి నోటిఫికేషన్లలో స్థానిక యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి లభించేలా అవసరమైన శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించే మెగా జాబ్ మేళాలు విస్తృతంగా నిర్వహిస్తామని అన్నారు. ఒక తండ్రిగా నా బిడ్డ భవిష్యత్,పాలకుడిగా మన ప్రాంత కార్మిక బిడ్డల భవిష్యత్ మీదా నాకు ఒకే బాధ్యత ఉందని, మానవ వనరుల మీద ఇన్వెస్ట్ చేస్తామని, కార్మిక బిడ్డలు దేశంలో గర్వించదగ్గ స్థానాల్లో ఉండాలని అన్నారు. కార్మిక సోదరుల బిడ్డలు భవిష్యత్ లో ఉన్నతమైన స్థానంలోకి వెళ్ళడానికి కావాల్సిన కోచింగ్ ఇప్పిస్తామని తెలిపారు.అనంతరం జాబ్ మేళాలో ఎన్నికైన అభ్యర్థులకు ఎంపిక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు నిర్వహించిన మెగా జాబ్ మేళా లో రామగుండం నియోజకవర్గం పరిధిలో మొత్తం టి.ఎస్.-ఎస్.టి.ఇ.పి. పోర్టల్ నందు 1951 మంది అభ్యర్థులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోగా, 386 అభ్యర్థులు ఎంపికైనట్లు, మిగిలిన 789 అభ్యర్థులు షార్ట్ లిస్టులో ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ధృవ్ కన్సల్టింగ్ సర్వీసెస్ ఛైర్మన్ తమ్మెర మన్మోహన్,టి.ఎస్.-ఎస్.టి.ఇ.పి మేనేజర్ జగన్నాథం,ఎ.సి.పి.రమేష్, ధ్రువ్ కన్సల్టింగ్ సర్వీసెస్ సిబ్బంది, పలు ప్రైవేట్ కంపెనీలో హెచ్ఆర్ లు, డైరెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీనాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన అభిమానులు నిర్వాహకులు**
**ప్రభుత్వ ఆసుపత్రి లో అల్పాహారంతో పాటు పండ్ల పంపిణీ కార్యక్రమం**

గన్నేరువరం మార్చ్ 9 ( ప్రజా జ్యోతి) : మండలంలోని చొక్కారావు పల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరు శ్రీనాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఆయన అభిమానులు, యువజన సంఘాల నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోఅతని అనుచరులు,అభిమానులు భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ వేడుకల్లో భాగంగా కాసింపేట మానస దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అల్పాహారం, పండ్ల పంపిణీ చేపట్టారు. మండల కేంద్రంలోని గౌడ సంఘం కమ్యూనిటీ హాల్లో రక్తదాన శిబిరం నిర్వహించారు. గ్రామాలలో ఆయన అభిమానులు జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. అనంతరం శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ తనపై అభిమానంతో వివిధ కార్యక్రమాలను నిర్వహించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో మండల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లింగాల మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముసుకు ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు బొడ్డు సునీల్, చింతలపల్లి నరసింహారెడ్డి, ముసుగు కరుణాకర్ రెడ్డి, దుడ్డు మల్లేశం, మాతంగి అనిల్, బద్ధం సంపత్ రెడ్డి, పరిపూర్ణ చారి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, యువజన సంఘాల నాయకులు ఆయన అభిమానుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## బిఎస్పి, బిఆర్ఎస్ పొత్తుపై కొండా సురేఖ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**మంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలి**
**బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవి డిమాండ్**

మంథని, మార్చి 9 (ప్రజాజ్యోతి)భారత రాష్ట్ర సమితి బహుజన సమాజ్ పార్టీల పొత్తు ఖాయం అయిన సందర్భంగాతెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బహుజన సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవి తీవ్రంగా ఖండించారు. శనివారం మంత్రపురి ప్రెస్ క్లబ్ లో మంథని నియెజకవర్గ స్థాయి బహుజన్ సమాజ్ పార్టీ సమావేశం నిర్వహించారు. రాష్ట్రలో జరుగుతున్న పరిణమాల దృష్ట్యా బిఎస్పి, బి ఆర్ ఎస్ పొత్తు సందర్భంగా రాబోయె పార్లమెంట్ ఏన్నికల్లో కలిసి పోటి చెయాలని నిర్ణయించుకున్నామన్నారు.రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏర్పడిన పొత్తు ప్రజలు అర్ధం చెసుకువాలని కోరారు. మంత్రి కోండా సురేఖ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవిణ్ కుమార్ పై ఒక మిడియా చానెల్ లో చెసిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ,వెంటేనే మంత్రీ కొండా సురేఖ తన అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని బేషరత్ గా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు మంత్రిని తెలంగాణ జిల్లాలలో తిరుగనివ్వరని, అడుగడుగునా అడ్డు కుంటారని అన్నారు.ఇంకా కొంత మంది బహుజ మేదావులు వారి నోటికి వచ్చి నట్లు మాట్లాడు తున్నారని అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజక వర్గ ఇంఛార్జి జనగామ రవికుమార్, నియోజక వర్గ కోశాధికారి పులిపాక బొంద్యాలు, మంథని మండల అధ్యక్షులు కాసిపేట రాజ్ కుమార్, రామగిరి మండలం అధ్యక్షులు రేణుకుంట్ల మల్లేష్, ముత్తారం మండల అధ్యక్షులు మంథని రాజు తదితరులు పాల్గోన్నారు.



## జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్

సిరిసిల్ల , మార్చు 9, ప్రజా జ్యోతి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పాలకవర్గం 11 స్థానాలకు ఎన్నికల నిర్వహణకు నోటీసులు జారీ చేసినట్లు జిల్లా చీఫ్ మోటర్ చొప్పరి రామచంద్రం శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికలను సిరిసిల్ల పట్టణంలోని బోయవాడలో పోచమ్మ గుడి వద్ద ఉన్న గంగపుత్ర సంఘంలో ఈనెల 16న నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు ఎన్నికల ఈనెల 12న నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ అనంతరం ఎన్నికల గుర్తులు కేటాయించి ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 12న ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు, పరిశీలన 1:30 నుంచి 3 గంటల వరకు, ఉపసంహరణ 3:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని చీఫ్ ప్రమోటర్ చొప్పరి రామచంద్రం తెలిపారు.

[redacted]

# యువతకు ఉపాధి అవకాశాల కల్పన దిశగా పకడ్బందీ చర్యలు

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**
**90 రోజుల వ్యవధిలో 30 వేలకు పైగా నిరుద్యోగులకు ప్రభుత్వ నియామక పత్రాలు అందజేశాం**
**ప్రతి నిరుద్యోగ యువతకు ఉపాధి లభించేలా నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటు**
**పైరవీలకు ఆస్కారం లేకుండా మెరిట్ ప్రకారం మాత్రమే నియామకాలు**
**పెద్దపల్లిలోని నందన గార్డెన్స్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే**







పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి), మార్చి -09: రాష్ట్రంలోని ప్రతి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లిలోని నందన గార్డెన్స్ లో తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ (టి.ఎస్.- ఎస్.టి.ఇ.పి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు ప్రైవేట్ రంగంలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ప్రత్యేక చోరవతో మెగా జాబ్ మేళాలు జిల్లాలోని ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఐటి, ఫార్మసీ, భవన నిర్మాణ రంగం, మార్కెటింగ్, హెల్త్, హాస్పిటాలిటీ మొదలైన పలు రంగాలకు చెందిన కంపెనీలు తమ ఖాళీలను భర్తీ చేసేందుకు జాబ్ మేళాలో పాల్గొన్నాయని, పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు 1400 పైగా యువకులు తమ పేరును రిజిస్టర్ చేసుకున్నారని, ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించే వరకు ప్రభుత్వం ఫాలో అప్ చేస్తుందని అన్నారు. ప్రైవేట్ రంగంలో గల ఉపాధి అవకాశాలు మన యువతకు అందే దిశగా వారికి అవసరమైన నైపుణ్య శిక్షణలు అందించేందుకు టాస్క్ కేంద్రాన్ని సైతం పెద్దపల్లిలో త్వరలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఆసక్తిగల నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో 90 రోజుల వ్యవధిలో 30 వేల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు మెరిట్ ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాల నియామక పత్రాలు అందించామని అన్నారు. 11 వేలకు పైగా టీచర్ ఉద్యోగాల భర్తీ కోసం మెగా డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేసిందని , అదే విధంగా గ్రూపు ఉద్యోగాల ఖాళీల భర్తీ కోసం సైతం నోటిఫికేషన్ జారీ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాల భర్తీ దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ రంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ అదే సమయంలో ప్రైవేటు రంగంలోని ఉపాధి అవకాశాలను సైతం మనం అందిపుచ్చు కోవాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు మాట్లాడుతూ యువత ముందస్తుగా ఇతర ప్రాంతాలకు వెళ్లి పని చేసేందుకు సన్నద్ధం కావాలని, హైదరాబాద్, బేంగళూరు వంటి మెట్రో సిటీలలో ఉపాధి అవకాశాలు అధికంగా లభిస్తాయని, యువతకు ఉపాధితో పాటు ముందుగా మార్కెట్లో అనుభవం సంపాదించాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి సూచనల మేరకు పెద్దపల్లి జిల్లాలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. హైదరాబాదులోని డిసిఎస్ & స్టాఫింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మెగా జాబ్ మేళా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని, 65 పైగా ప్రైవేట్ కంపెనీల నుంచి హెచ్ఆర్ లు జాబ్ మేళాలో పాల్గొని అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. మొత్తంగా 65 పైగా ప్రైవేటు కంపెనీలచే నిర్వహించిన ఈ జాబ్ మేళాలో మొత్తం 1538 మంది అభ్యర్థులు టి.ఎస్.- ఎస్.టి.ఇ.పి పోర్టల్ నందు తమ పేరును రిజిస్ట్రేషన్ చేసుకోగా, 312 మంది అభ్యర్థులు ఎంపిక అయినట్లు, 718 మంది అభ్యర్థులు షార్ట్ లిస్టులో ఉన్నట్టు తెలిపారు. అనంతరం ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్యే వారికి ఎంపిక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.వై.ఎస్.ఓ ఎ.సురేష్ ,ధ్రువ్ కన్సల్టింగ్ సర్వీసెస్ డైరెక్టర్ సత్యవాణి,సిబ్బంది, సంబంధిత అధికారులు, నాయకులు, పలు కంపెనీల హెచ్ఆర్ లు,డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



## కొండగట్టు ఘాట్ రోడ్ లో ఆటో బోల్తా

మల్యాల, మార్చి 9 (ప్రజాజ్యోతి) : కొండగట్టు ఘాట్ రోడ్డుపై ఆటో బోల్తా పడిన ఘటన శనివారం రోజు ఉదయం చోటు చేసుకున్న గట్ల ఒక గాయాలయ్యాయి.కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకొని ఘాట్ రోడ్ వెంబడ మంచిర్యాల జిల్లా మ్యాదరిపేట లక్షేట్ పేట చెందిన భక్తులు కిందకు దిగుతున్న సమయంలో ఆటో అదుపు తప్పి బోల్తా పడడంతో 11 మందికి గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.స్థానికులు స్పందించి అంబులెన్స్ ద్వారా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలిస్తున్నారు. ట్రాలీ ఆటో బ్రేక్ ఫెయిల్ లేక మరే ఇతర కారణాల వల్ల ప్రమాదం జరిగి ఉండొచ్చు నని అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నట్లు ఎస్సై అబ్దుల్ రహీం తెలిపారు.





# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ప్రోటోకాల్ వివాదం

**కాంగ్రెస్ బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం ఉద్రిక్తత**
**సర్దిచెప్పిన ప్రభుత్వవిప్ లక్ష్మణ్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్**





జగిత్యాల /అర్బన్/ టౌన్, మార్చి 9 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణం తహసిల్దార్ కార్యాలయంలో జగిత్యాల అర్బన్, రూరల్ మండలానికి చెందిన 100 మంది ఆడబిడ్డలకు మంజూరైన 1 కోటి రూపాయల విలువగల కళ్యాణలక్ష్మి షాదిముభారక్ చెక్కులు మరియు జగిత్యాల పట్టణానికి చెందిన 203 మంది ఆడబిడ్డలకు మంజూరైన 2 కోట్ల రూపాయల కళ్యాణ లక్ష్మి షాదిముభారక్ చెక్కులను పంపిణీ చేయడానికి తహశీల్దార్ కార్యాలయంలో అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే అధికారులు మాత్రం ఒక ప్రభుత్వ విప్ వడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాత్రమే హాజరవుతారని అధికారులు అనుకోవడంతో స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను గుర్తించకపోవడం కళ్యాణలక్ష్మీ బ్యానర్ పై ఎమ్మెల్యే ఫోటో లేకపోవడంతో బీఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడ ప్రోటోకాల్ గుర్తించలేదని ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులకు గుర్తొచ్చిందా అని కాంగ్రెస్ కార్యకర్తలు మండిపడ్డారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ ఎమ్మెల్యే కార్యకర్తలకు సర్ది చెప్పడంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదాలు సద్దుమంగిన్ది. అనంతరం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జడ్పీ చైర్పర్సన్ దావ వసంత, కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అయితే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కళ్యాణలక్ష్మి చెక్కుతో పాటు చీరె పంపిణీ చేస్తామని అనడంతో చీరెలు తెచ్చిన వాహనాన్ని సీజ్ చేయాలని హుకుం జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి, ఎంపీపీ మంగలారపు మహేష్, జెడ్పీటీసీ మహేష్, గట్టు సతీష్, బాలముకుందం, ఎమ్మార్వోలు రామ్మోహన్, వరందన్ మాజీ సర్పంచ్లు, నాయకులు, మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భర్తీ పూర్ లో అర్ధ అర్ధరాత్రి వరకు
# శివాలయంలో అంబరాన్నంటిన శివపార్వతుల కళ్యాణం

**పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు.**
**జాగరణ ఉపవాసాలు చేస్తున్న భక్తులు**
**యజ్ఞాలు యాగాలు చేస్తున్న వైనం**
**భక్తులకు అన్నదాన కార్యక్రమం**

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 9 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండలం భర్తీపూర్ శివాలయంలో అర్ధరాత్రి వరకు శివపార్వతుల కళ్యాణం అంబరాన్నంటాయి. ఇందులో భాగంగా బోలేనాథ్ కర్బల్ సేవా సంస్థ వ్యవస్థాపకుడు మోహన్ యోగి ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ఎత్తున సౌకర్యాలు భక్తులకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యజ్ఞాలు యాగాలు, భక్తులకు కాలక్షేపం కొరకు హరికథలు, రాత్రి జాగరణ చేసే భక్తులకు పండ్లు ఫలాలు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా మోహన్ యోగి మాట్లాడుతూ మానవులంతా సమానమని మానవసేవయే మాధవ సేవ అని అదే తరహాలో నా సంస్థ సభ్యులు కూడా నడుస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడుతున్నారని ఆయన మనోవతాన్ని వ్యక్తం చేశారు వేరే గ్రామాల నుండి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా శివ పార్వతుల కళ్యాణం లో చేసిన ఏర్పాట్లు పలువురు భక్తులను ఆకర్షింపజేశాయి మెట్ పల్లి, నిర్మల్, అదిలాబాద్, మహారాష్ట్ర గ్రామాల నుండి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బోలేనాథ్ కర్బల్ సేవా సంస్థ అధ్యక్షుడు మోహన్ యోగి ట్రస్టు సభ్యులు అఖిల్ తో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు





# ఖనిలో మెగా జాబ్ మేళా

**ప్రాంభించిన రామగుండం ఎమ్మెల్యే**

**యువతకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత**

గోదావరిఖని, మార్చి 9 (ప్రజా జ్యోతి) గోదావరిఖని లో డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్,గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. స్థానిక జవహర్ లాల్ నెహ్రు స్టేడియంలో శనివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మెగా జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువతను ఉద్దేశించి మాట్లాడారు.ఎన్నికల సమయంలో ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం దాదాపుగా 65 కంపెనీలతో సుమారు 5 వేల ఉద్యోగాలు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ప్రతి ఒక్క నిరుద్యోగి ఉపాధి అవకాశాలను సద్వినియోగపరచుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన యువతీ, యువకులకు నియామక పత్రాలు అందజేశారు.

## మల్లాపూర్ మండలంలోని వివిధ శైవ క్షేత్రాలను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



మల్లాపూర్ మార్చి 9 (ప్రజా జ్యోతి) : మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలు మొగిలిపేట, కొత్త దాంరాజు పల్లి, వేంపల్లి, గ్రామాల్లో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శైవ క్షేత్రల్లో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో జరిగినటువంటి అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జువ్వాడి కృష్ణారావు వెంట మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, నాగరాజు, జలపతి రెడ్డి, పోతుశేఖర్, మిట్టపెట్ట జలపతి రెడ్డి, గజ్జి గంగారెడ్డి, నరసయ్య, గడ్డం శ్రీధర్ రెడ్డి, నల్ల బాబు రెడ్డి, శేఖర్ రెడ్డి లతో పాటు తదితరులు ఉన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

**సిఐ స్వామి.**

**గన్నేరువరంలో ప్రత్యేక బలగాల కవాతు.**

గన్నేరువరం మార్చ్ 9 ( ప్రజా జ్యోతి) : రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలంతా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సిఐ స్వామి పేర్కొన్నారు.శనివారం మండల కేంద్రంలో ప్రత్యేక బలగాలు ఎస్ ఐ టీ. నరేష్ తో కలిసి కవాతు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలను కోరారు. ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిడులకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకొని సరైన నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## బలమైన ప్రతిఘటనోద్యమాలను

# నిర్మించడమే రవన్నకు నిజమైన నివాళి

**సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఐ.కృష్ణ, ఈ నరేష్**

గోదావరిఖని, మార్చి 9 (ప్రజా జ్యోతి) బలమైన ప్రతిఘటనోద్యమాలను నిర్మించడమే రవన్నకు నిజమైన నివాళి అని సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రస జిల్లా నాయకులు ఐ. కృష్ణ,ఈ. నరేష్అ న్నారు.శనివారం గోదావరిఖని లో సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 8వ వర్ధంతి నిర్వహించారు. స్థానిక ఇఫ్టుకార్యాలయం లో సిపిఐ (ఎం–ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి,భుక్తి, విముక్తి కోసం జరిగిన పోరాటంలో రాయల సుభాష్ చంద్రబోస్ క్రియాశీలకంగా పాల్గొన్నారని తెలిపారు. చిన్న వయసులోనే దోపిడీ, పీడన,అసమానతలు పోవాలని కలలు కన్నాడని,అవి రద్దు కావాలంటే ఎర్రజెండా వెలుగులో వ్యవసాయక విప్లవం ఇరుసుగా నూతన ప్రజాస్వామిక



విప్లవాన్ని కొనసాగించాలనే ఉద్దేశంతో అజ్ఞాత దళంలో చేరాడని గుర్తు చేశారు. అనేక నిర్బంధాలను,దాడులను ,ఎన్కౌంటర్ల ను ఎదుర్కొని నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు విప్లవ కమ్యూనిస్ట్ నాయకుడుగా జీవించాడన్నారు.భారత విప్లవోద్యమంలో కామ్రేడ్ రవన్న పాత్రను మరువలేనిదని తెలిపారు. 48 ఏళ్ల అజ్ఞాత జీవితంలో ఏనాడు వెనకడుగు వేయకుండా ప్రజా పోరాటాలకు మార్గం చూపాడని కొనియాడారు,పీడిత ప్రజల విముక్తి ప్రతిఘటన పోరాటాల ద్వారానే సాధ్యం అవుతుందని నమ్మి ఆచరించాడని అన్నారు. సీపీఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ విప్లవ రాజకీయాల వెలుగులో రవన్న అతి, మితవాదాలకు వ్యతిరేకంగా బలమైన విప్లవ రాజకీయాలను నిలబెట్టాడని తెలిపారు. రవన్న పోరాట స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని,మోడీ ఫాసిస్ట్ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని,నూతన రైతు,కార్మిక చట్టాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 6 పథకాల పెరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ప్రజలకు,కార్మికులకు,రైతులకు ఇచ్చిన హామీలను త.చ తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు.జంబో నోటిఫికేషన్ ప్రకటించి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని లేకుంటే బిఆర్ఎస్ అనుసరించిన విధానాలనే అనుసరిస్తే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం–ఎల్)న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టియూ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య.నాయకులు బతుకుల రాజన్న, సీహెచ్ అబెద్నేగో, ఎడ్ల రవికుమార్,ఐ సాంబయ్య,సోన్నాయిల శివకుమార్,జనగామ రాజన్న, కాసర్ల మల్లేశం,కాంపెల్లి మల్లేశం, ఏ.శ్రీనివాస్, అశోక్, సురేష్, చందు, వెంకటేశం పాల్గొన్నారు.

# సిరిసేడులో వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

**ముత్యాల తలంబ్రాలు మోసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**శివనామ స్మరణతో మారుమోగినా ఆలయం**

**ఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్**

జమ్మికుంట,మార్చి9( ప్రజా జ్యోతి): ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ అపర్ణ సోమేశ్వరస్వామి శివాలయంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణం పెద్ద ఎత్తున హాజరైన భక్తుల మధ్య కనులపండువగా జరిగింది..ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్ స్వగృహం నుండి మేళతాలల మధ్య ముత్యాల తలంబ్రాలు మోసుకెళ్లి శివాలయంలో నిర్వహించే శివ పార్వతుల కళ్యాణానికి సమర్పించారు.. అనంతరం పాడి కౌశిక్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక అర్చన, అభిషేకాలు చేశారు..ఈ సందర్భంగా వేదపండితులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఆలయ కమిటీ ఎమ్మెల్యే





పాడి కౌశిక్ రెడ్డి ని శాలువా తో సత్కరించి శివాలయం ఫోటో ఫ్రేమ్ అందించారు... శుక్రవారం రాత్రి శివ పార్వతుల కల్యాణోత్సవం అత్యంత వైభవంగా వేద పండితుల ఉచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట ఎంపీపీ సరిగొమ్ముల పావని – వెంకటేష్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, వీణవంక ఎంపీపీ ముసిపట్ల రేణుక – తిరుపతిరెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్, ఆలయ అర్చకులు భైరవభట్ల నరేందర్ శర్మ, మురహరి నరేందర్ రెనుకుంట్ల సారయ్య, జిల్లెల దేవేందర్ రెడ్డి,వేముల సుధాకర్ రెడ్డి, కోడం రజిత–శ్రీనివాస్, కురిమిండ్ల చిరంజీవి,మాజీ ఎంపీటీసీ నేరెళ్ల కుమార్,మరిగిద్ద మొగిలి,పర్మాల విజయ్,వంగ రామకృష్ణ,అబ్బిడి శివారెడ్డి,గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో వీడీసీలు పెత్తనం చెలాయిస్తే చర్యలు తప్పవు

**గ్రామాల్లో టెండర్లు వేసిన కేసులు నమోదు చేస్తాం**

**మెట్ పల్లి సీఐ నవీన్**

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 9 ( ప్రజా జ్యోతి) : గ్రామాల్లో విడీసీలు పెత్తనం చెలాయించి టెండర్లు వేసిన కుల బహిష్కరణలు చేసిన కఠినచర్యలు తీసుకుంటామని శనివారం మెట్ పల్లి సీఐ పి.నవీన్ పేర్కొన్నారు. శనివారం ఆయన ప్రజా జ్యోతి విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో వీడీసీలు గ్రామాల్లో పెత్తనం చెలాయించిన కుల సంఘాల విషయాల్లో జోక్యం తీసుకున్న ,గ్రామాల్లో టెండర్ పాటలు పాడిన కఠినంగా చర్యలు తీసుకుంటామని సీఐ ఘాటుగా హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరికి ఎలాంటి అన్యాయం జరిగినా పోలీస్ స్టేషన్ నేరుగా వచ్చి ఫిర్యాదులు ఇచ్చినట్లయితే తగినటువంటి న్యాయం చేకూరుస్తామని ఆయన మనోగతాన్ని వ్యక్తం చేశారు. వీడీసీలు ప్రజలను పలు విషయాల పేరుతో ఇబ్బంది చేస్తే మాత్రం ఊరుకునేది లేదని పేర్కొన్నారు. అంతే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి ఎక్కువ రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉందని, యువత గంజాయిని సేవించి




చెడు మార్గంలో పడవద్దన్నారు. యువత భవిష్యత్తును పెంచుకోవాలని విద్య పట్ల శ్రద్ధ వహించాలని చదువులో రాణించి ఇటు గ్రామానికి అటు కన్న తల్లిదండ్రులకు, అటు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఈ సి మెంబర్ గా లావణ్యా

గోదావరిఖని, మార్చి 9 (ప్రజా జ్యోతి) బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఈ సి మెంబర్ గా గోదావరిఖని కి చెందిన సోమారపు లావణ్య నియమితులయ్యారు. ఈ మేరకు బిజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి తెలంగాణ బిజేపీ మహిళా మోర్చా–2024 కమిటీని ప్రకటించారు. లావణ్య ను ఈ సి మెంబర్ గా నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు.కాగా మరోసారి తనను ఈ సి మెంబర్ గా నియమించిన మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి కి బిజెపి అనుబంధ సంఘాల నాయకులు సోమారపు లావణ్య ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ,ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# బతుకమ్మ ఆర్డర్లు, బకాయిలు ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖత

**రూ.3,400 కోట్లు ఎవరికి చెందాయో స్పష్టం చేయాలి**
**సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ వాదులు, కాంగ్రెస్ నేతల వెల్లడి**

సిరిసిల్ల, మార్చి 9, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ రక్షణకు బతుకమ్మ చీరల ఉత్పత్తుల ఆర్డర్లు ఇవ్వడంతో పాటు గత ప్రభుత్వం ఇవ్వకుండా నిలిపివేసిన రూ.200 కోట్ల బకాయిలను విడుదల చేయడానికి సుముఖంగా ఉండి కార్యాచరణ చేపడుతున్న సమయంలో రాజకీయ లబ్ధి కోసం, ఒక్కటిగా ఉన్న పరిశ్రమ వాదులను విడదీయడానికి బీఆర్ఎస్ పార్టీ నేతలు కుట్రలు పన్నుతున్నారని పద్మశాలి నాయకులు, వస్త్ర పరిశ్రమ వాదులు, కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. బకాయి నిధులు, ఆర్డర్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న సమయంలో ధర్నాలు చేస్తామని ప్రభుత్వాన్ని బదునాం చేసి రాజకీయ పబ్బం గడుపుకొని, ఇచ్చే బిల్లులను రాకుండా చేసి నేతన్నలను రోడ్లపైకి ఈడ్చడానికి బీఅర్ఎస్ కుట్రలకు పూనుకున్నదని ఆరోపిస్తూ ధ్వజమెత్తారు. శనివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో కొక్కుల వెంకటేశం మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలకు రూ.3,400 కోట్లు ఇచ్చామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ విలేకరుల సమావేశంలో వెల్లడించారని ఆ నిధులు ఎవరికిచ్చారని ప్రశ్నించారు. దీనిపై తమ పరిశ్రమ వాదులం సమావేశాన్ని నిర్వహించి సమీక్షిస్తామన్నారు. సిరిసిల్లలో ఒక స్పిన్నింగ్ మిల్లు లేదు, ఒక విన్నింగ్ మిల్లు లేదు, ఉన్న సాంచాలను తుక్కు కింద అమ్ముకుంటున్నారని, కాటన్ పరిశ్రమను ఆదుకోవాలని వందల సార్లు అడిగిన పట్టించుకోలేదని పైగా ధిక్కరించారన్నారు. తమ సమస్య వినిపించడానికి ఏడేళ్లలో కేటీఆర్ ఒక్కసారి కూడా తమకు అవకాశం ఇవ్వలేదన్నారు. రూ.3,400 కోట్ల నిధులు ఎవరికి ఇచ్చారు, ఎక్కడికి పోయాయి తేలాల్సి ఉందన్నారు. సిరిసిల్లలో కాటన్, పాలిస్టర్ పరిశ్రమ వాదులందరూ ఒక్కటేనని రాజకీయ లబ్ధి కోసం తమ వ్యవస్థను, పద్మశాలీలను విడదీయరాదన్నారు. కాటన్ పరిశ్రమను నిర్వీర్యం చేసి పశ్చాత్తాప పడకుండా ధర్నాకు దిగుదామని చెప్పడం సరికాదన్నారు. ప్రభుత్వం చీరల ఆర్డర్లు ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ ధర్నాలతో బెదిరించడంలో రాజకీయ పబ్బం గడుపుకోవడానికేనని స్పష్టమైందని కొక్కుల వెంకటేశం ఆరోపించారు. సిరిసిల్లలో పద్మశాలీలను కేకే మహేందర్ రెడ్డి కించపరిచినట్టు మాజీ ఎంపీ వినోద్ కుమార్ వాక్యానించడంపై సిరిసిల్ల కాంగ్రెస్ చేనేత సెల్ జిల్లా అధ్యక్షులు గోనె ఎల్లప్ప అభ్యంతరం వ్యక్తం చేశారు. నిజానికి కొండా లక్ష్మణ్ బాపూజీని, ఆలే నరేంద్రను అవమానించి కేసీఆర్, కేటీఆర్ లని, పద్మశాలీల మనోభావాలను దెబ్బతీశారన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఇంటిని జలదృశ్యంలో టిఆర్ఎస్ పార్టీకి ఇస్తే ఆయన చనిపోయినప్పుడు కనీసం కెసిఆర్, కేటీఆర్ లు రాలేదన్నారు. 2014లో సిరిసిల్లలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటుకై మున్సిపాలిటీ తీర్మానం చేసినప్పటికీ ఆ స్థలంలో టిఆర్ఎస్ నాయకులు వాటర్ ఫౌంటెన్ పెట్టారన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు అక్కడ నిర్వహిస్తే బీజెపి నేతలను అరెస్టు చేశారని, చివరకు తాము కొట్లాడితే విగ్రహం అక్కడ ఏర్పాటుకు అంగీకరించారన్నారు. ఆత్మహత్యల సమయంలో పద్మశాలీలను ఆదుకోవడానికి రూ.50 లక్షలు విరాళాలు సేకరించిన సమయంలో ఆనాడు ఇదే కేకే మహేందర్ రెడ్డి సిరిసిల్ల టిఆర్ఎస్ ఇంచార్జిగా ఉన్నారని, కానీ ఆనాడు లేని వారి పేరును ఈనాడు ఉన్నట్టు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. అలాగే ఆలే నరేంద్రను అవమానించి కెసిఆర్ బయటకు పంపాడని, అవసరాలకు వాడుకొని వెళ్ళగొట్టడం కేసీఆర్, కేటీఆర్ లకు ఆనవాయితీ అన్నారు. పద్మశాలీలకు వీరు చేసింది ఏమి లేదని పైగా వీరిపై ప్రేమ ఉన్నట్టు వినోద్ కుమార్ గొప్పగా చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పద్మశాలీయుడైన ఎమ్మెల్సీ సత్యనారాయణకు తిరిగి ఎమ్మెల్సీ ఇస్తామని చెప్పి మోసం చేసింది కేసిఆర్, కేటీఆర్ లు కాదా అని అన్నారు. మళ్లీ ఇప్పుడు ధర్నాలకు పూనుకుంటే వచ్చే బిల్లులు ఆగిపోతాయని, పద్మశాలీలు వ్యాపారులు నష్టపోతారని సిరిసిల్ల ప్రజలను రెచ్చగొట్టడానికే పూనుకున్నారన్నారు. మూడు నెలల ముందు మద్యం టెండర్లు పిలిచి ఆదాయాన్ని కొట్టేశారని, ఖజానా ఖాళీ చేసినప్పటికీ సిరిసిల్లలో నేతన్నలకు రూ. 60 లక్షల మీటర్ల ఆర్వీఎం గుడ్డల ఆర్డర్లు ప్రభుత్వం ఇచ్చిందని, అవి సరిపోవు అన్నప్పటికీ 360 రోజులు పని కల్పిస్తామని, ఓపిక వహించాలని ప్రభుత్వం చెప్పిందన్నారు. బకాయిలు ఎటుపోవని అంచెలంచలుగా వస్తాయని, బీఆర్ఎస్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిదన్నారు. పద్మశాలీలు కల్లు తాగుతూ గుడాలు బుక్కుతూ తాటి చెట్ల వద్ద ఉంటారని కేటీఆర్ వ్యాఖ్యానించి పద్మశాలీలను అవమానించిన వైనంపై తమ ఆత్మాభిమానం దెబ్బతిన్న నేపథ్యంలో దీనిపై ధర్నా చేపట్టబోతున్నామని, క్షమాపణ చెప్పే వరకు ఆందోళన సాగిస్తామన్నారు. ప్రభుత్వం సిరిసిల్ల పద్మశాలీల పట్ల మంచి ఆలోచనతో ఉందని, బతుకమ్మ చీరలు కట్టుకునే విధంగా ఆర్డర్లు ఇస్తుందని, కేవలం ప్రభుత్వాన్ని బదునాం చేయడానికి, పద్మశాలీలను రోడ్డుపై వేయడానికి బీఆర్ఎస్ కుట్ర పన్నుతున్నదని గోనె ఎల్లప్ప ఆరోపించారు. మాజీ కౌన్సిలర్ ఎల్లే లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులు, బకాయిలు, కరెంటు బిల్లులు కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దుతున్నారని అన్నారు. అయినప్పటికీ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసులు చెల్లిస్తామని, ఆర్డర్లు ఇస్తామని చెప్పినప్పటికీ వచ్చే బిల్లులను రాకుండా బీఆర్ఎస్ నేతలు రెచ్చ రెచ్చగొట్టడం సరికాదన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఆర్డర్ల ద్వారా కేవలం పది మంది బీఆర్ఎస్ నాయకులు మాత్రమే లబ్ధి పొందారని, వారి వల్లే పరిశ్రమ సంక్షేమలోకి నెట్టిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నేతలు బూట్ల నవీన్, తాటిపాముల దామోదర్, గుండ్లపల్లి గౌతం, వేముల దామోదర్, దుబాల వెంకటేశం, ద్వావనపల్లి రామకృష్ణ, వెల్ది రమేష్, గాజుల సాగర్, బీబీపేట కుమార్, బండారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.






## నాణ్యమైన సేవలను అందించి ప్రజల మన్ననలు పొందాలి

**నగరంలో మహేక్ క్యాటరింగ్.. కింగ్స్ హలీంను ప్రారంభించిన కాంగ్రెస్ ఇంఛార్జి పురుమల్ల శ్రీనివాస్**

కరీంనగర్, మార్చి 09 ప్రజా జ్యోతి: అత్యుత్తమ ప్రమాణాలతో నాణ్యమైన సేవలు అందించి వినియోగదారుల మందనలు పొందాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల శ్రీనివాస్ అన్నారు శనివారం నగరంలోని హోటల్ మానేరు ఎదుట, ఆర్ అండ్ బి బిల్డింగ్ రోడ్లో మహేక్ క్యాటరింగ్ సెంటర్, కింగ్స్ హైదరాబాద్ హలీంను పురుమల్ల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శుచి, శుభ్రత తో పాటు మంచి ప్రమాణాలతో సేవలు అందించినప్పుడే ప్రజల మన్ననలు పొందుతామన్నారు. కింగ్స్ హలీం నగరంలో మరిన్ని బ్రాంచ్ లు ఏర్పాటు చేసి విస్తరించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు కింగ్ జావిద్, ఎంఐఎం జాయింట్ సెక్రటరీ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ప్రముఖ హైదరాబాదీ చెఫ్ బాబా పటేల్, మియా భాయి, ఖాజా భాయి, చింతకుంట ఎంపిటిసి పత్తేమ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్

సిరిసిల్ల, మార్చి 9, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పాలకవర్గం 11 స్థానాలకు ఎన్నికల నిర్వహణకు నోటీసులు జారీ చేసినట్లు జిల్లా చీఫ్ ప్రమోటర్ చొప్పరి రామచంద్రం శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికలను సిరిసిల్ల పట్టణంలోని బోయవాడలో పోచమ్మ గుడి వద్ద ఉన్న గంగపుత్ర సంఘంలో ఈనెల 16న నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు ఎన్నికల ఈనెల 12న నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ అనంతరం ఎన్నికల గుర్తులు కేటాయించి ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 12న ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు, పరిశీలన 1:30 నుంచి 3 గంటల వరకు, ఉపసంహరణ 3:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని చీఫ్ ప్రమోటర్ చొప్పరి రామచంద్రం తెలిపారు.

# బిఆర్ఎస్ నేతల ఆగడాలను ప్రజలు గమనిస్తున్నారు

**తాగునీటి సమస్యను పరిష్కరించాలి**
**పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్**
**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి**

కరీంనగర్, మార్చి 9, (ప్రజాజ్యోతి): త్రాగునీటి కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తున్న బిఆర్ఎస్ నేతల ఆగడాలను ప్రజలు గమనిస్తున్నారని పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ అన్నారు. నగర ప్రజల దాహార్తిని తీర్చాలని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, టిపిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బృందం శనివారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ ని కలిసి, వినతి పత్రం సమర్పించారు. పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ నగరంలో నగరపాలక సంస్థ పరిధిలో నీటి సరఫరా చేస్తుండగా, ప్రజల అవసరాలకు అనుగుణంగా నీటి వినియోగం పెరగడం, ఈసారి మానేరు జలాశయంలో నీటిమట్టం తగ్గుతుండడంతో దీని ప్రభావం నీటి పంపిణీ పై పడిందని అన్నారు. కొన్ని రోజులుగా వేళా పాల



లేకుండా నల్లనీరు వస్తుండడం, ప్రెషర్ రాకపోవడంతో కొన్ని ప్రాంతాలలో ప్రజలు ఆందోళన చెందుతున్నారని, నగరంలో కొన్ని డివిజన్లో నీటి ఎద్దడి మొదలైందని, విలీన కాలనీలో ఈ పరిస్థితి ఇంకా తీవ్రంగా ఉందని తెలిపారు. పలు ప్రాంతాల్లో అస్తవ్యస్తంగా నీటి సరఫరాతో కొన్ని చోట్ల ఒక వీధిలో ఒక సమయానికి, మరోవైపు రోజు విడిచి రోజు నీటి సరఫరావడం ఏమిటని స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. రానున్నది వేసవికాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని నగర ప్రజల దాహార్తి తీర్చడానికి ముందస్తు ప్రణాళికలు రూపొందించి, నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లో ప్రతిరోజు త్రాగునీరు సరఫరా ఉండేలా చూడాలని కోరారు. లీకేజీ మరమ్మతులు చేయాలని కోరడంతో పాటు కొంతమంది బిఆర్ఎస్ నాయకులు కృతిమ నీటి కొరత సృష్టించి ప్రజలను భయాందోళన గురి చేయాలని చూస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిగంటి అనిల్, రోళ్ళ సతీష్, దిలీప్ కుమార్, వంగల విద్యాసాగర్, ఇమ్రాన్, వసీం, మహమ్మద్ ఆమేర్, వీర దేవేందర్ పటేల్, హరీష్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి రుద్రహోమం లో పాల్గొన్న వొడితల ప్రణవ్

**సిరిసేడు శివాలయంలో ప్రత్యేక పూజలు**
**నిర్వహించిన వొడితల**
**వొడితల ప్రణవ్ ని సన్మానించిన**
**ఆలయ కమిటీ సభ్యులు**

జమ్మికుంట, మార్చి9(ప్రజా జ్యోతి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలోని అతి పురాతనమైన శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు,రుద్ర హోమం, రాత్రి శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో శుక్రవారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రుద్ర



హోమం చేశారు.. ఆలయంలో అర్చన అభిషేక కార్యక్రమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వొడితల ప్రణవ్ కి ఆశీర్వచనం చేసి శాలువాతో సత్కరించి శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి చిత్రపటాన్ని,తీర్థ ప్రసాదాలు ఆలయ కమిటీ సభ్యులు బహుకరించారు.. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి,ఇంగిలి రామారావు ఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్,ఆలయ అర్చకులు భైరవభట్ల నరేందర్ శర్మ,ఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్, ఆలయ అర్చకులు భైరవభట్ల నరేందర్ శర్మ, మురహరి నరేందర్ రెనుకుంట్ల సారయ్య, జిల్లెల దేవేందర్ రెడ్డి,వేముల సుధాకర్ రెడ్డి, కోడం రజిత– శ్రీనివాస్, కురిమిండ్ల చిరంజీవి,మాజీ ఎంపీటీసీ నేరెళ్ల కుమార్,మరిగిద్ద మొగిలి,పర్కాల విజయ్,వంగ రామకృష్ణ భోగం సాయి కృష్ణ,మురహరి చలపతి, మహాంకాళి శివ, పుట్ట రాజు,గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు





## కెసిఆర్ పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేయాలి

మల్యాల, మార్చి 9 (ప్రజాజ్యోతి) : మల్యాల మండల కేంద్రంలో ని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శనివారం బిఆర్ఎస్ మండల సమావేశాన్ని నిర్వహించారు ఈనెల 12న మంగళవారం కరీంనగర్ లో నిర్వహించే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన జరిగే పార్లమెంటరీ బహిరంగను మండలంలోని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పన్యాల భూపతిరెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమంలో కొండపలకల రామ్మోహన్ రావు,మిట్టపెల్లి సుదర్శన్,సాగర్ రావు, రామలింగారెడ్డి, మండల అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీని ముందే వదులుకున్నాం

**కాళ్ల బేరానికి వెళ్ళిన అభ్యర్థికి మద్దతివ్వడం సిగ్గు చేటు**
**అభ్యర్థిని మార్చాలని చెప్పిన వినని బీఆర్ఎస్ అధిష్టానం**
**ఎక్కడి నుంచో వచ్చిన నాయకుడితోనే పార్టీ భ్రష్టు పట్టింది**
**బీఆర్ఎస్ అసంతృప్త కౌన్సిలర్లు ఘాటు స్పందన**



వేములవాడ, మార్చి 9, (ప్రజాజ్యోతి): వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో భారాస సభ్యులు కాంగ్రెస్ అభ్యర్థికి ఉపాధ్య క్ష్య ఎన్నిక కోసం మద్దతు తెలపడంపై తమను పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు వచ్చిన వార్తలపై కౌన్సిలర్లు ఘాటుగా స్పందించారు. తాము మున్సిపల్ ఉపాధ్యక్షుడిగా బింగి మహేష్ కు మద్దతు తెలిపిన రోజే పార్టీకి తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించినట్లుగా పేర్కొన్నారు. భారాస ఉపాధ్యక్ష అభ్యర్థి మారం కుమార్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాళ్లు పట్టుకున్నాడని ఆరోపించారు. అలాంటి అభ్యర్థికి భారాస నాయకులు ఎలా మద్దతిస్తారని ప్రశ్నించారు. భారాసకు చెందిన ఉపాధ్యక్షుడు మధు రాజేందర్ సొంత పార్టీ సభ్యులే కించ పరుచడంతోనే రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. అప్పుడే నాయకులు స్పందించి ఉంటే బాగుండునన్నారు. తాము పలుమార్లు అభ్యర్థిని మార్చాలని చెప్పినప్పటికీ, ఆ పార్టీ నాయకులు పెడచెవిన పెట్టారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు సన్నిహితులు కావడంతోనే తమపై బురుద జల్లుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు యాచమనేని శ్రీనివాసరావు, నాయకులు జడల శ్రీనివాస్, ముప్పిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మేధాశక్తి పెంపొందించేందుకు వైజ్ఞానిక కార్యక్రమం

**క్రీసెంట్ పాఠశాలల చైర్మన్ హయాజ్**



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మార్చి9 : విద్యార్థులకు మేధాశక్తి పెంపొందించేందుకు వైజ్ఞానిక కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని క్రిసెంట్ పాఠశాలల చైర్మన్ హయాజ్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి ఇప్పలపల్లి విద్యార్థులు రెడ్డి ఫంక్షన్ హాల్ లో శనివారం రోజున వైజ్ఞానిక కార్యక్రమాన్ని నిర్వహించారు . విద్యార్థులు చేసిన పలుపరికరాలు సూపర్లను ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పెగడపల్లి మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత రమేష్పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడుసయ్యద్ నజీర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులువారి తల్లి తండ్రులుతదితరులు పాల్గొన్నారు

# తొలి తరం మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

**నేడు ఆమె వర్ధంతి**



మంథని,మార్చి 9 (ప్రజా జ్యోతి) చదువు ప్రాధాన్యాన్ని వివరించిన గొప్ప సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే. మహిళల హక్కుల కోసం వందేళ్ళ క్రితమే పోరాడిన తొలి తరం మహిళ ఉపాధ్యాయురాలు, రచయిత్రి. మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3న ఒక రైతు కుటుంబంలో జన్మించారు.నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రి జ్యోతిరావు పూలే భార్య. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారు. కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల, అస్పృశ్యుల, మహిళల, సకల హక్కుల కోసం పోరాటం చేయడం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు భావించారు. సావిత్రిబాయి కుటుంబానికి తెలంగాణ ప్రాంతంలో బంధుత్వం ఉంది. వీరి బంధువులు నిజామాబాద్ జిల్లాలో బోధన్, నాందేడ్, కొండలవాడి ప్రాంతంలో ఆదిలాబాద్ చుట్టుపక్కల ఉన్నారు బోధన్ ప్రాంత మున్నూరు కాపులు వీరికి చుట్టాలు. నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్త జ్యోతిరావు పూలే మొదటి గురువు. ఆయన ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలయింది. అహ్మద్ నగర్ లో ఉపాధ్యాయ శిక్షణ పొంది 1848 మే 12న భర్తతో కలిసి కింది కులాల బాలికల కోసం పూణేలో మొదటి బహుజన పాఠశాలను ప్రారంభించారు.

**ఉచిత విద్యను అందించిన ఘనత పూలే దంపతులది**

కేవలం నాలుగేళ్లలోనే గ్రామీణ ప్రాంతాల్లో 27 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యను అందించారు. తన జీవిత కాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారు. మానవ హక్కులు ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్య పరచడానికి 1852లో మహిళా సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని కూడా స్థాపించింది. జనరల్ సమస్యలకు తోడుగా కుల పితృస్వామ్య వ్యవస్థల అణచివేతకు వ్యతిరేకంగా స్త్రీల సాధికారత కోసం ఈ సంస్థ కృషి చేసింది. 1873లో తన భర్త మహాత్మ పూలే తో కలిసి సత్యశోధ సమాజ్ లు ప్రారంభించి బాల్యవివాహాలకు, మూఢనమ్మకాలకు, సతి సహగమనానికి వ్యతిరేకంగా వితంతు పునర్వివాహాలు కోసం బలమైన ఉద్యమం నడిపారు.

**సత్యశోధక్ సామాజిక ఆధ్యాత్మిక సంస్థ స్థాపన**

1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్ అనే సామాజిక ఆధ్యాత్మిక సంస్థను ప్రారంభించి సత్యాన్ని శోదించడానికి ఉద్యమాన్ని నడిపారు. పూలే ఈ సత్యశోధ సమాజ్ మహిళా విభాగం సావిత్రిబాయి నేతృత్వంలో నడిచేది. వివాహాలు వంటి శుభకార్యాలను పురోహితులు లేకుండా నిర్వహించే విధానాన్ని ఈ సంస్థ ప్రారంభించింది.

**ఆనాడే మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించిన పూలే దంపతులు**

ఒకసారి 1896లో మరోసారి దేశంలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడినప్పుడు పూలే దంపతులు చేసిన కృషి అనన్య సామాన్యం. కరువు వాత పడిన కుటుంబాలలోని అనాధ బాలలను దాదాపు 3000 మందిని అక్కున చేర్చుకున్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించినారు. సావిత్రిబాయి సంస్కర్త గానే కాదు రచయిత్రిగా కూడా గెలిచారు. 1854లోనే ఆమె తన కవిత "కావ్య పూలే"ను ప్రచురించారు. మరొక కవిత సంపుటి "పావన కాశీ సుభోద్ రత్నాకర్"1891లో ప్రచురించారు. భర్త జ్యోతిరావు పూలే 1890 నవంబర్ 28న మరణించినప్పుడు ఆ దుఃఖములో నుంచే మరో ఆదర్శానికి శ్రీకారం చుట్టారు. తన భర్త చితికి తానే స్వయంగా నిప్పు పెట్టి కొత్త సంప్రదాయానికి తెర లేపారు. దేశ చరిత్రలో భర్త చితికి భార్య నిప్పు పెట్టిన తొలి సంఘటన ఇది. పూలే మరణానంతరం సత్యశోధ సమాజ్ బాధ్యతని స్వీకరించి నడిపించింది.

**ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవలు**

1897లో ప్లేగు వ్యాధి సోకి పూణే నగరమంతా ఎడారిగా మారింది. జనమంతా దగ్గర్లోని అడవుల్లోకి పారిపోయారు. సావిత్రిబాయి పూలే తన కుమారుడు యశ్వంత్ తో కలిసి వ్యాధిగ్రస్తులకు సేవ చేశారు. 1896 – 97లో సంభవించిన తీవ్ర కరువు, ప్లేగు వ్యాధి మహారాష్ట్ర జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. ఈ పరిస్థితుల్లో కరువు ప్రాంతాల్లోని దళితులు, పేదల కోసం ఆమె జోలె పట్టి విరాళాలు సేకరించి అందించారు. పేదలకు దగ్గరుండి సేవలందించారు. 1890 వరద శకంలో ప్లేగు వ్యాధి బారిన పడిన పిల్లల కోసం వైద్య శిబిరాలు నిర్వహించారు. దళిత చిన్నపిల్లలని తన చంకనవేసుకొని చికిత్స చేసి కాపాడారు. చివరికి ఆ ప్లేగు వ్యాధి ఆమెకు సోకి 1897 మార్చి 10న మరణించారు. ఆమె దత్తపుత్రుడు యశ్వంత్ అంత్యక్రియలు జరిపించారు. సావిత్రి భాయ్ జయంతిని భారతదేశ మహిళ ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

# భూ నిర్వాసితులకు అన్యాయం జరుగకుండా చూడండి



కరీంనగర్, మార్చి 9, (ప్రజాజ్యోతి): నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు అన్యాయం జరుగకుండా చూడాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కరీంనగర్– జగిత్యాల నేషనల్ హైవే రోడ్డు పనులపై ఆ శాఖ అధికారులు, ఆర్డీవో కే మహేశ్వర్ తో వారు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ రోడ్డు పనులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ గ్రామాల నుంచి రోడ్డు పనులు సాగుతాయి.. భూ సేకరణ ఎలా సాగుతున్నది.. పరిహార అంశం ఎక్కడ వరకు వచ్చింది.. వంతెనల నిర్మాణం, తదితర విషయాలను వారు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కరీంనగర్– జగిత్యాల నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా 13 గ్రామాల్లో భూమిని సేకరిస్తున్నామని తెలిపారు. ఆయా గ్రామాల్లో భూసేకరణ దాదాపు పూర్తి కావస్తున్నదని చెప్పారు. నిర్వాసితులకు పరిహారం అందించేందుకు అధికారులు భూసర్వే పనులు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నిర్వాసితులు కోల్పోతున్న వ్యవసాయ భూములు, ఇండ్లు బావులు, చెట్లు, పైపులైన్లు, షెడ్లు అన్నింటి వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఏ ఒక్క వివరాలు మిస్ కాకుండా క్రాస్ చెక్ చేసుకోవాలని సూచించారు. నిర్వాసితులకు అన్యాయం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. వారు రోడ్డు నిర్మాణం కోసం భూములను త్యాగం చేస్తున్నారని, మానవతా దృక్పథంతో న్యాయం చేయాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. పరిహారం త్వరగా అందించేందుకు వేగవంతంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పరిహారం అందించే ప్రక్రియ మే నెలలో పూర్తి చేయాలని సూచించారు. సిబ్బంది కొరత ఉంటే వేరే చోట నుంచి తెప్పించుకొని పనులు స్పీడప్ చేయాలని పేర్కొన్నారు. కరీంనగర్– జగిత్యాల నేషనల్ హైవే రోడ్డు పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఎక్కడ ఏ ఇబ్బంది లేకుండా పనులు పూర్తయ్యేలా చూడాలని వారు పేర్కొన్నారు. కరీంనగర్– వరంగల్ నేషనల్ హైవే రోడ్డు పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష జరిపారు. పనులు వేగవంతంగా చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హైవే రోడ్డు నిర్మాణంపై పూర్తి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. చొప్పదండి నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనుల విషయంపై ఎమ్మెల్యే కలెక్టర్ తో చర్చించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే రోడ్స్ అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్ మాధవి, మేనేజర్ నవకాంత్, ఆర్డీవో కే మహేశ్వర్, భూ సేకరణ విభాగం సూపరింటెండెంట్ శ్రీవాణి, అధికారులు పాల్గొన్నారు



## ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల సేవలు అభినందనీయం

**యువత చదువుతో పాటు సామజిక సేవ లో ముందుండాలి**
**ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

మేడిపల్లి, మార్చు 9 ప్రజా జ్యోతి: మేడిపల్లి మండలంలోని స్థానిక ఓంకారేశ్వరాలయం లో మహా శివరాత్రి జాతర వేడుకల్లో భాగంగా జగిత్యాల జిల్లా లో ని నలంద డిగ్రీ మరియు పీజీ కళాశాల,ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు తమ సేవలను అందించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత చదువుతో పాటు సామజిక సేవలో ముందుండాలని, ఈ వేడుకలో భాగంగా కృషి చేసిన ప్రతి వాలంటీర్ కృషి అభినందనియమని, సామజిక సేవకు ప్రోత్సహించిన, కళాశాల ప్రిన్సిపల్ శ్రీపాద నరేష్,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వడ్లకొండ జగదీశ్వర్, వాలంటీర్లను అభినంధించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, కళాశాల ప్రిన్సిపల్ శ్రీపాద నరేష్,ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వడ్లకొండ జగదీశ్వర్, కళాశాల కామర్స్ లెక్చరర్ శేఖర్ ఆలయ అర్చకులు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

